ఆలయ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. అమ్మవారికి సమర్పించిన బోనాలు ముదిరాజ్ సంఘ సభ్యులు ఇంటికి తీసుకువచ్చి బంధుమిత్రులతో కలిసి పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ పార్టీ అధ్యక్షుడు గెరిగంటి నర్సింలు ఇంటికి వెంకటరమణారెడ్డి వెళ్లి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రసవత్తరంగా కుస్తీపోటీలు



నవతెలంగాణ-పిట్లం

మండలంలోని చిన్న కొడప్‌గల్ గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలతో పాటు చుట్టు పక్క మండలాలైన బిచ్కుంద, జుక్కల్, నారాయణఖేడ్ పరిధిలోని కంగ్టి , కల్హేర్ , సిర్గాపూర్ మండలాలకు చెందిన మల్ల యోధులు పాల్గొని తలపడ్డారు. ఫైనల్ కుస్తీలో మండలంలోని గోదుమేగావ్‌కు చెందిన దత్తు 2000 ప్రైజ్ మనీ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శశికాంత్, నారాయణరెడ్డి , నారాయణ , అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

నాయకులే కాంట్రాక్టర్‌లు

- నాణ్యతకు తిలోదకాలు
- వేసిన వెంటనే సీసీ రోడ్లకు పగుళ్లు
- కనీస క్యూరింగ్ చేపట్టని వైనం
- బూడిదలో పోసిన పన్నీరుగా 6.90 కోట్ల రూపాయలు

నవతెలంగాణ-మాక్లూర్

సీసీ రోడ్డు.. ఎంత నాణ్యత పాటిస్తే అంతగా మన్నిక ఉంటూ పదికాలాల పాటు పదిలంగా ఉంటుంది. కానీ కాంట్రాక్టర్‌ల అవతారం ఎత్తిన పలువురు నాయకులు.. సీసీ రోడ్ల కాంట్రాక్ట్‌లు పొందుతూ ఇష్టారాజ్యంగా పనులు చేపడుతూ నాణ్యతకు తిలోదకాలు పలుకుతున్నారు. దీంతో ఏండ్ల పాటు ఉండాల్సిన సీసీ రోడ్లు మట్టికొట్టుకుపోయే పరిస్థితి నెల కొంది. సీసీ రోడ్లు వేసిన రెండుమూడు రోజులకే పగుళ్లు ఏర్పడుతున్నాయి. వాహనాలు రాకపోక లు ప్రారంభిస్తే వాటి మన్నిక మూనాళ్ల ముచ్చట గానే మిగిలే ఆస్కారం ఉంది. ఇక నుంచైనా వేసే రోడ్లకు నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతు న్నారు.

మాక్లూర్ మండలం వ్యాప్తంగా 30 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిల్లో అవసరమున్న చోట సీసీ రోడ్లు వేసేందుకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.6.90 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. వీటిల్లో మాక్లూర్ గ్రామానికి రూ. 1.90 కోట్లు, గుంజిలి గ్రామానికి రూ.1.30 కోట్లు మంజూరు కాగా మిగతా గ్రామాలకు రూ. 10, లక్షలు, రూ. 15 లక్షలు చొప్పున మంజూరు అయ్యాయి. కాగా ప్రధానంగా పలు చోట్ల నాయకులే కాంట్రాక్టర్‌ల అవతారం ఎత్తి పనులు చేపడుతున్నారు.



దస్ట్‌తో సీసీ రోడ్డు



మట్టికలిసిన నాసీరకం ఇసుక



సీసీ రోడ్డుకు వచ్చిన పగుళ్లు..



ఇప్పుడే కూలుతున్న రోడ్డు

నాణ్యత లేదు.. క్యూరింగ్ చేపట్టరు

గ్రామాలలో సీసీ రోడ్లు వేసేందుకు కనీస నాణ్యత పాటిం చడం లేదని ఆయా గ్రామాల్లో స్థానికులు ఆరోపిస్తున్నారు. సీసీ రోడ్లు నాణ్యమైన ఇసుక, సిమెంట్, 40 ఎంఎం కంకర వాడాల్సి ఉంటుంది. కానీ ఇందుకు విరుద్ధంగా డస్ట్ కలుపుతున్నారు. అక్కడక్కడ నాణ్యత లేని ఇసుకను కొద్దిగా వాడుతున్నారు. దీంతో రోడ్డు వేసిన మూడు నాలుగు రోజులకే పగుళ్లు దర్శనమిస్తున్నాయి. వాటిపై రాకపోకలు సాగితే వాటి నాణ్యత మూనాళ్లకే తేటతెల్లం కానుంది.

క్యూరింగ్ పట్టని వైనం

గ్రామాలలో సీసీ రోడ్లు వేసిన తర్వాత క్యూరింగ్ చేపట్టడం లేదు. ఇంటి ముందు ఉన్న రోడ్లకు స్థానికులు నీళ్ల పోస్తుండగా.. ఇండ్లు లేన చోట్ల రోడ్డు ఎండిపోయి తెల్లబుడుతున్నాయి. దీంతో పగుళ్లు ఏర్పడి రోడ్డు ఇప్పుడే రెండుగా చీలుతున్నాయి. రోడ్లకు ఇరువైపులా మట్టి పోయకపోవడంతో రోడ్డు పక్కల ముక్కలు ముక్కలుగా పగిలిపోతున్నయి.

ఉపాధి కూలీలతో మట్టి పనులు..

పలు చోట్ల స్థానికులు ప్రశ్నిస్తుండటంతో అక్కడక్కడ రోడ్డుపై మట్టి పోయిస్తున్నారు. ఉపాధి కూలీలతో మట్టి పోయించి వారికి మస్టర్ రోల్‌లో హాజరు వేస్తున్నారు. ముందే కేటాయించిన నిధులతో మట్టి పోయించి క్యూరింగ్ చేపట్టాల్సి ఉంటుంది. కానీ అందుకు విరుద్ధంగా మట్టి కట్టలు కట్టడానికి ఉపాధి కూలీలను ఉపయోగించుకుం టున్నారు. ఉపాధి కూలీలను ఉపయోగించుకుంటూ డబ్బులు మిగిలించుకున్నారు. వీరికి అధికారులు సైతం సహకరిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి.

నాణ్యత పాటించకుంటే బిల్లులు నిలిపేస్తాం

పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్

గ్రామాలల్లో సీసీ రోడ్లు నాణ్యతతో వేయిస్తున్నాం. క్యూరింగ్ కూడా చేయిస్తున్నాం. పనులను ఎప్పటకప్పుడు పర్యవేక్షిస్తున్నాం. ఎక్కడైనా క్యూరింగ్ చేపట్టకపోయినా, నాణ్యత లేకున్నా బిల్లులు నిలిపివేస్తాం.

వార్త రాయడానికి ఎంత ధైర్యం రా..?

- నవతెలంగాణ విలేకరిపై దాడి
- వీడీసీ ఆగడాలపై మూడేండ్ల క్రితం వార్త రాసినందుకు కక్ష

నవతెలంగాణ-ఏర్గట్ల



ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న విలేకరులు

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల నవతెలంగాణ విలేకరి ఎట్టెం అనిల్‌పై మండలం లోని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆదివారం దాడికి పాల్పడ్డారు. గ్రామంలో వార్త కవరేజ్ చేయడానికి వెళ్లగా.. కొంత మంది చుట్టుముట్టి వార్త రాసేందుకు ఎంత ధైర్యం రా..? అంటూ బూతులు తిడుతూ దాడికి పాల్పడ్డారు. చంపేస్తానని బెదిరించారు. మూడేండ్ల క్రితం గుమ్మిర్యాల్ వీడీసీ ఆగడాలపై బాధితుల ఫిర్యాదు మేరకు కథనం రాయడంతో గత కమిటీ రద్దు అయింది. అప్పటి నుంచి కక్ష కట్టిన కొందరు తాజాగా వార్త కవరేజ్ కోసం వెళ్లగా దాడికి పాల్పడ్డారు. దాడిని ఖండిస్తూ ఏర్గట్ల విలేకరులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విధులకు ఆటంకం కల్పించి దాడి చేసిన మైక్ దేవన్న, కాటిపెల్లి హరీష్, శంకర్, గంగ మురళి, ఏలేటి శ్రీను, మహిపాల్, కుమ్మరి హరీష్, దోమల శేఖర్, బద్దం రవి, అరుగు మీది రవిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడ్డవారిపై 290, 506, 341 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.

ఖండించిన టీడబ్ల్యూజేఎఫ్, జర్నలిస్టులు

నవతెలంగాణ విలేకరి ఎట్టెం అనిల్‌పై దాడిని టీడబ్ల్యూజేఎఫ్ తీవ్రంగా ఖండించింది. సమస్యలను వెలికి తీస్తూ వార్తలు రాస్తున్న విలేకరులకు రక్షణ లేకుండా పోయిందని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మీస భాస్కర్, రాంచందర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనిల్‌పై దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విలేకరికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెలుగులోకి తీసుకొస్తున్న విలేకరులపై ఈ మధ్య దాడులు పెరిగాయని, జర్నలిస్టుల రక్షణకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. విలేకరికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

విలేకరులపై దాడి చేయడం సిగ్గుచేటు

రాజంపేట్ : నిజాలు నిర్భయంగా రాసే విలేకరులపై దాడి చేయడం హేయమైన చర్య అని వీడీసీ ఆగడాలను వార్తా రూపంలో రాసిన నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల నవతెలంగాణ విలేకరి అనిల్‌పై దాడి చేయడం సిగ్గుచేటని రాజంపేట్ ప్రెస్‌క్లబ్ తీవ్రంగా ఖండించింది. గుమిర్యాల వీడిసి ఆగడాలపై బాధితుల ఫిర్యాదు మేరకు కథనం రాయడంతో గత వీడిసి కమిటీ రద్దు అయిందని, అప్పటి నుండి కక్షకట్టిన కొందరు తాజాగా వార్త కవరేజ్ కోసం వెళ్లిన విలేఖరి అట్టెం అనిల్ పై దాడి చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.

కాగా దాడి ఘటనను ఆర్మూర్‌లోని నవనాథపురం ప్రెస్‌క్లబ్ ఖండించింది. దుండగులను కఠినంగా శిక్షించి విలేకరికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేసింది.

పాపన్న ఆయశసాధనకు ఐక్యంగా పోరాడుదాం

- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్‌గౌడ్



మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

సర్దార్ సర్వాయి పాపన్న ఆయశసాధనకు ఐక్యంగా పోరాడుదామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లో పాపన్నగౌడ్ 314వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆనాడు అణిచివేత గురైన పేద ప్రజలందరి కోసం దొరల నవాబుల పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని అన్నారు. ఆనాడు ప్రజల మీద వేస్తున్న పన్నులుకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలు ను ఐక్యం చేసి సైన్యం తయారు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సామాన్య వీరుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. అలాంటి వీరున్ని తలుచుకొని మన హక్కులను కాపాడుకోవటం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, నాయకులు బస్వాగౌడ్, బాల్ రాజ్ గౌడ్, రామగౌడ్ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు కాలే.. పంట కొనుగోలు చేయాలి

- ఎమ్మెల్యే షిండేకు రైతుల వినతి



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షిండే

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేస్తోందని మండలంలోని ఆ పంట సాగు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని, కావున నమోదు కాకున్నా రైతుల పంటను కొనుగోలు చేయాలని రైతులు కోరారు. మండలంలోని పెద్ద ఎక్లారా గ్రామానికి చెందిన రైతులు మద్నూర్ మండల కేంద్రానికి తరలివచ్చి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే హనుమంతు షిండేకు వినతి పత్రాన్ని అందజేశారు. రైతుల విజ్ఞాపన పత్రాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఆన్‌లైన్‌లో నమోదు చేయని పొద్దు తిరుగుడు పంట రైతులకు మద్దతు ధర కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేపట్టడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

అధికారికంగా దొడ్డి కొమురయ్య జయంతి అభినందనీయం

నవతెలంగాణ-రామారెడ్డి

భూమి, భుక్తి, విముక్తి నిదానాలతో ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, మండల కురుమ సంక్షేమ సంఘం అధ్యక్షులు పాల మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు, ఐటీ మంత్రి కేటీఆర్ కు, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు, ఎమ్మెల్యే సురేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

మోడీని గద్దె దించుడు ఖాయం

- రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- కన్నుండి అభివృద్ధి చూడలేని తొండి.. బండి
- బుడ్డర్‌ఖాన్ వేషాలు వేస్తున్న ఓటుకునోటు దొంగ రేవంత్
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ధ్వజం

నవతెలంగాణ-గాంధారి



మాట్లాడుతున్న మంత్రి వేముల

'బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరి ఖాతాలో పదిహేను లక్ష రూపాయలు మోడీ వేస్తానన్నాడు. అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తోంది. ఇంకెప్పుడు వేస్తాడో. కండ్లుండి అభివృద్ధి చూడలేని తొండి బండి సంజయ్. రానున్న ఎన్నికల్లో మోడీని దించుడు ఖాయం. ఇక కాంగ్రెస్ బుడర్‌కాన్‌కు అనునిత్యం ముఖ్యమంత్రి కేసీఆర్ ఐటీ మంత్రి కేటీఆర్‌లను విమర్శించడం తప్ప వేరే పని లేదు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ ఈరోజు నీతులు పలుకుతున్నాడు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాలిగోటికి సరిపోని రేవంత్‌రెడ్డి ఆయన విమర్శించడం తగదని' మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్, ఎంపీ బీబీపాటిల్‌తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2001 నుంచి ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తున్నారని ఇక ముందు కూడా ఇలాగే పార్టీని ఆదరించి వచ్చే ఎన్నికల్లో జాజాల సురేందర్ ను 50 వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, తాము ఒకప్పుడు కార్యకర్త స్థాయి నుంచే ఈరోజు ఈ స్థాయికి చేరుకున్నామని పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీ ఎప్పుడు సముచిత స్థానం కల్పిస్తుందని కార్యకర్తలు లేనిదే పార్టీ లేదని బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్ఠ పరచాలని కార్యకర్తలకు సూచించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి అనుకూల పవనాలు విస్తున్నాయని, తన సొంత నియోజకవర్గమైన బాల్కొండను ఎలా అభివృద్ధి పరచానో అలాగే ఎల్లారెడ్డి కూడా అభివృద్ధి పరచడంలో కృషి చేస్తానని ఆయన అన్నారు.

దేశంలోనే తలసరి ఆదాయం నెంబర్ స్థానంలో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని కెసిఆర్ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ సముచిత స్థానం కల్పిస్తున్న వ్యక్తి కెసిఆర్ అని దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రైతుబంధు అమలు రైతు బీమా తదితరుల పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కానీ కేంద్రంలో మోడీ లఫంగా మాటలు మాట్లాడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం మొత్తం 154 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే తెలంగాణకు ఒకటి ఇవ్వలేదని ప్రపంచం మొత్తంలో పెద్ద అవినీతిపరుడు మోడీ అని మోడీ అవినీతి ప్రశ్నిస్తే బిఆర్ఎస్‌పై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నాడని విమర్శించాడు. ఇందులో భాగంగానే కవితపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి తిరుగు లేదని తెలంగాణ రాష్ట్రంలో ధర్మంగా పాలన సాగుతుందని దేశంలో మోడీని దించడం ఖాయమని దేశం మొత్తం తెలంగాణలో అమలుతున్న పథకాలు దేశ మొత్తం అమలు చేయడం ఖాయమని ఆయన అన్నారు.

కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ 2001 నుండి ఇప్పటి వరకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు టిఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని ఎల్లారెడ్డి నియోజకవర్గ టిఆర్ఎస్ అడ్డ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ 2014 ముందు తెలంగాణ ఎలా ఉండేదని ఇప్పుడు తెలంగాణ ఎలా ఉందని ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శోభ, డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు శంకర్ నాయక్, ఎంపీపీ రాధా బలరాం, జిల్లా పార్టీ అధ్యక్షులు ముజుబుద్దీన్, మాజీ జడ్పిటిసి తానాజీ రావు, గాంధారి పిఏసిఎస్ చైర్మన్ సాయికుమార్, ముద్దెలి సొసైటీ చైర్మన్ సజనపల్లి సాయిరాం, ఏఎంసీ చైర్మన్ సత్యం రావు, గాంధారి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, ఏఎంసి మాజీ చైర్మన్ సత్యం, వైస్ ఎంపీపీ భజన్ లాల్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శివాజీ రావు, మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తిచేయడమే నా చివరి కోరిక

- నాకోసారి అవకాశం కల్పించాలి
- మాజీ మంత్రి షబ్బీర్ అలీ

నవతెలంగాణ-భిక్కనూర్



మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

వేల ఎకరాల రైతుల పొలాలకు సాగునీరు అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మొదలు పెట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తిచేసి పొలాలకు నీరందించి రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే తన చివరి కోరికని మాజీ మంత్రి షబ్బీర్ అలీ బావోద్వేగంతో అన్నారు. ఆదివారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో రెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించిన మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన చిరకాల కోరిక అయిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలంటే తనకు వచ్చే ఎన్నికల్లో అవకాశం కల్పించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. తనను వరుసగా మూడుసార్లు ఓడించినా ప్రజల మధ్యనే ఉన్నానని, మండలంలో తాను వేసిన రోడ్లు ఉన్నాయని, ఇప్పటికీ తిప్పాపూర్ గ్రామానికి రోడ్డు వేయలేని దుస్థితిలో ప్రస్తుత ఎమ్మెల్యే ఉన్నాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ అని చెప్పి తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏళ్లలో 35 వేల ఇండ్లు నిర్మించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 45 లక్షల ఇండ్లు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.

దేశంలో మోడీ ప్రభుత్వం కక్షపూరితంగా స్వాతంత్రం కోసం పోరాటం చేసిన కుటుంబాన్ని ఇబ్బందుల పాలు చేస్తుందని, ఇందులో భాగంగా రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత రద్దు చేసి, ఆయనకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటిని ఖాళీ చేయించి రాహుల్ గాంధీని రోడ్డున పడేటట్టు చేశారని, రాహుల్ గాంధీ కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి పై తిరుగుబాటు చేసేందుకు, అవసరమైతే ఆయన కోసం జైలుకెళ్లడానికి సిద్ధమని నియోజకవర్గ నాయకుల ఆమోదంతో డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు తీర్మానం చేశారు.

అంతకుముందు భిక్కనూర్ పట్టణ శివారులో స్థానిక చర్చి వద్ద నుండి పార్టీ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, తిప్పాపూర్ గ్రామంలో షబ్బీర్ అలీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, రాజంపేట్ మండల పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి, మాచారెడ్డి అధ్యక్షుడు గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పది పరీక్షలు

- ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-నిజామాబాద్/లింగంపేట్



నగరంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఈవో

నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్త య్యాయి. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 183 కేంద్రాలను కేటాయిం చగా, కామారెడ్డి జిల్లాలో 63 సెంటర్‌లలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కాగా ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటి ముందే ప్రశ్నపత్రాల సీల్‌ను ఓపెన్ చేయాల్సిందిగా ఇది వరకే ఆదేశాలు జారీ అయ్యాయి. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. కాగా అరగంట ముందే కేంద్రానికి వచ్చేలా విద్యార్థులు ముందస్తుగా చేరుకోవాలని విద్యాశాఖాధికారులు సూచిస్తున్నారు. పదోతరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులను ఆర్టీసీ తిప్పనుంది. హాల్ టికెట్ చూపిస్తే ఉచితంగా ప్రయాణానికి అనుమతించ నున్నారు.

కాగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 183 కేంద్రాల్లో 21,588 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా, కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 63 కేంద్రాలల్లో 11,899 మంది విద్యార్థుల కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈసారి ఆరు పరీక్షలు మాత్రమే ఉండగా.. నెల 13వ తేదీతో ముగియనున్నాయి.

విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం



చెక్కు ప్రొసీడింగ్ అందజేస్తున్న స్పీకర్ పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలో నాలుగు నెలల క్రితం పాము కాటుకు గురై మృతి చెందిన దుర్కి గ్రామానికి చెందిన విద్యార్థి జింక సాయిరాజ్ కుటుంబానికి బీసీ వెల్ఫేర్ శాఖ నుంచి మంజూరైన 5 లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన మూడు లక్షల రూపాయలను చెక్కును బాధిత కుటుంబానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం అందజేశారు. అదే విధంగా బాధిత కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లును మంజూరు చేశారు. స్పీకర్ ప్రత్యేక కృషి చేసి బీసీ వెల్ఫేర్, సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు చేయించడం పట్ల కుటుంబీకులు, గ్రామ ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ శ్యామల శ్రీనివాస్, సహకార సంఘం అధ్యక్షులు దివిటి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు కిషోర్ యాదవ్, ఎంపీటీసీ సభ్యులు నారాయణ, జెడ్పి కోఆప్షన్ సభ్యులు మాజీద్, ఎంపీటీసీ నారాయణ, మాజీ సర్పంచ్ మోహన్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహేష్ మండల్ కోఆప్షన్ నెంబర్ ముస్తఫా హుస్సేన్ ఉపసర్పంచ్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-తాడ్వాయి

మహాత్మ జ్యోతిబాపూలే, డా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బంగ్లా చైతన్య గౌడ్ తెలిపారు. ఏప్రిల్ 12, 13, 14 తేదీలలో పోటీలు ఉంటాయని వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం తాడ్వాయిలో నిర్వహించి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కబడ్డీ పోటీలను తాడ్వాయి జిల్లా పరిషత్ స్కూల్ లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రారంభించామని, 8వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. క్రీడాపోటీలపై ఆసక్తి ఉన్న వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రథమ బహుమతిగా రూ.5000, ద్వితీయ బహుమతి గెలుచుకున్న జట్టుకు 25000, తృతీయకి 1000, బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫెండర్‌కి 5000 చొప్పున నగదు ఇస్తామని వివరించారు. రిజిస్ట్రేషన్ కోసం రమేష్ రెడ్డి- 8096353545, సతీష్ రెడ్డి- 9000326278 నెంబర్‌లను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు పెన్నులు పంపిణీ



నవతెలంగాణ-రెంజల్

రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కాశం సాయిలు జన్మదిన వేడుకలను గ్రామస్తులు, యువత ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పెన్నులు పంపిణీ చేశా రు. కార్యక్రమంలో కళ్యాపూర్ సర్పంచ్ నిరంజని సాయిలు, స్థానిక నాయకులు శంకర్, కుమార్, లోకేష్, లక్ష్మణ్, పోశెట్టి, పిల్లల ప్రవీణ్, కిన్నెర మో హన్, సాయినాథ్, రమేష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త పైడి రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేసవిలో స్థానికుల దప్పిక తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆయన మానవతా దృక్పథానికి ఎంతో రుణపడి ఉంటామని స్థానికులు అన్నారు. కార్యక్రమంలో పైడి ట్రస్టు సభ్యులు మహేష్, లింగారెడ్డి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్
పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

- సూచించిన పలువురు వక్తలు
- వర్ధంతి సందర్భంగా నివాళి

నవతెలంగాణ-విలేకరుల బృందం

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో..

కంఠేశ్వర్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తి అందరికీ అనుసరణీయమని వక్తలు పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, శాసన మండలి సభ్యుడు వి.గంగాధర్ గౌడ్, నగర మేయర్ నీతూ కిరణ్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆకుల లలిత తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు, ఎమ్మెల్సీ వీ.గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ అనన్యసామాన్యమైనదని కొనియాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు కుల వృత్తులు, చేతి వృత్తుల వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. మొఘల్ రాజుల కాలంలో దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న మహారాజ్ అని కీర్తిస్తూ, ఘనంగా నివాళులర్పించారు. పాపన్న గౌడ్ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకుని గౌడ కులస్థులు ఏకతాటిపైకి చేరి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన గౌడ కులస్థుల కృషిని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారి అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. అయితే ఇంకనూ గీత వృత్తిలో కొనసాగుతున్న వారి సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందని, వాటి సాధన కోసం గౌడ సోదరులు ఐకమత్యంతో కృషి చేయాలన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసామాన ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. నాటి దౌర్జన్యాలను ఎండగడుతూ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలనను అందించారని కొనియాడారు. గోల్కొండ కోటను సైతం జయించి, జనరంజకంగా పాలించడం సర్వాయి పాపన్న ధైర్య సాహసాలను చాటుతోందన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని, ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అందరూ సమానులేననే భావన పెంపొందేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. గీత కార్మికులు సమిష్టిగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్, నిజామాబాద్ ఆర్డీఓ రవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, విద్యావేత్త సత్యనారాయణ గౌడ్, బీసీ యువజన విభాగం నేత శ్రీనివాస్ గౌడ్, పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ చైర్మన్ చెరుకు లక్ష్మణ్ గౌడ్, గౌడ సంఘాల ప్రతినిధులు, అధిక సంఖ్యలో గీత వృత్తిదారులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్ : బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో..



విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా నగరంలోని వినాయక్‌నగర్‌లో గల విగ్రహానికి నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్‌తో పాటు, వీజీ గౌడ్, జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు..

దొరల దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు.. సర్దార్ సర్వాయి పాపన్న అని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ అర్బన్ ఇంచార్జి బుస్సాపూర్ శంకర్ అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ఆయన విగ్రహానికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి పార్టీ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ తొలి బహుజనుల సామ్రాజ్య సృష్టికర్త, గౌడ జాతి ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని తెలిపారు. ఢిల్లీ కోట నుంచి గోల్కొండ కోట వరకు దాదాపు 12వేల మంది సైనికులతో సామ్రాజ్యాన్ని సృష్టించిన మహోన్నత రాజ్య స్థాపకుడు అని ఆయనను కొనియాడారు. సర్వాయి పాపన్న కల్లు గీసే కత్తినే ఖడ్గంగా మార్చిన గౌడ యోధుడని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు కస్తూరి ప్రవీణ్, నగర ప్రధాన కార్యదర్శి కుంచెపు ఆనంద్, నగర యువజన విభాగం అధ్యక్షులు సంతోష్, 10వ డివిజన్ అధ్యక్షులు అల్లకుంట పాండు, సీనియర్ నాయకులు తాల్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్, ఎంపీటీసీలు గంగారెడ్డి, సతీష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నట్ట భోజన్న, మంగ్తయ్య నాయక్, గౌడ్ సంఘం అధ్యక్షులు వినయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని బాగేపల్లి గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధంతి వేడుకలను గౌడ సంఘం మండల అధ్యక్షులు ఆగంటి సాయిబాబాగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ కులస్తులకు చేసిన సేవలు మరువలేనివని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆయన వర్ధంతిని మండల అధ్యక్షుడు హెూదాలో బాగే పల్లి గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సాయ గౌడ్, చింటూ, లోకేష్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, స్థానిక గౌడ సంఘం యువత తదితరులు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లిలో..

నర్సాపూర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నర్సాపూర్ గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. రాష్ట్ర రోడ్డు భవనాల గృహ నిర్మాణ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో గ్రామానికి సిమెంటు రోడ్ల నిర్మాణం కోసం రూ.15లక్షలు మంజూరయ్యాయి. ఆ నిధులతో సిమెంటు రోడ్ల నిర్మాణానికి స్థానిక సర్పంచ్ పెండ ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యురాలు బుస్సాపురం సుప్రియ నవీన్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుస్సాపురం చేతుల మీదుగా భూమి పూజ చేసి, పనులు ప్రారంభించారు. సిమెంట్ రోడ్ల నిర్మాణంలో భాగంగా గ్రామంలో గల బస్టాండ్ ఆవరణలో, గొర్రె గంగన్న ఇంటికి పక్కనగల రోడ్డును సిమెంట్ రోడ్డుగా మార్చారు. గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కొండాపురం సాయిరెడ్డి, గొర్రె గంగన్న, ఇప్ప చిన్న గంగాధర్, పత్రి శంకర్, గణపురం నాగరాజు, కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరం



ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మల్కాపూర్ తండాలో గత వారం రోజులుగా జరుగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ముగిసిందని ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ వల్లం జి లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కేతవత్ హరిచంద్, ఉప సర్పంచ్ రామావత్ మోతి, గ్రామపంచాయతీ సెక్రటరీ సంతోష్, కళాశాల ప్రిన్సిపాల్ సైదా జైనాబ్, వైస్ ప్రిన్సిపాల్ కె.కళాజ్యోతి, భార్గవి, ఫైజియా ఫాతిమా, అధ్యాపక బృందం, వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరువు పోతుందనే అక్కసుతో ఫ్లెక్సీల ఏర్పాటు

నవతెలంగాణ-ఆర్మూర్

మద్యం కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ విచారణ చేయడంతో బీఆర్ఎస్ పరువు పోతోందన్న అక్కసుతో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌పై లేనిపోని మాటలతో ఫ్లెక్సీలు పెట్టడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని బీజేపీ నాయకులు మండిపడ్డారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కేసీఆర్ సైతం ఎన్నో హామీలను గుప్పించారని, ఆ హామీలను ముందుగా నెరవేర్చిన తర్వాతే ఎంపీ అరవింద్‌పై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు ఉందని అన్నారు. సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు ధోండీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా లోల గంగాధర్



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడు జల్దాశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా లోల గంగాధర్, ఉపాధ్యక్షులుగా గంగుల దేవిదాస్, కోశాధికారుగా బి.స్వామి, సహాయ కార్యదర్శిగా మేత్రి మోహన్, సలహాదారులుగా బైరిబత్రి రమేష్, గంగా ప్రసాద్, సలహాదారులుగా దొడ్ల సతీష్, జల్ద గణపతి, జల్ద రాము, జల్ద గంగాధర్, పద్మశాలి మార్కండేయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పది పరీక్షలు రాయనున్న 640 మంది విద్యార్థులు

నవతెలంగాణ-మాక్లూర్/ఎడపల్లి

మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యార్థులు మొత్తం 640 మంది సోమవారం నుంచి పది పరీక్షలు రాయనున్నట్టు మండల విద్యాశాఖ అధికారి రాజ్ గంగారెడ్డి ఆదివారం తెలిపారు. మండలంలోని ఐదు సెంటర్లలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు వివరించారు. మాక్లూర్, మదన్‌పల్లి, మాణిక్‌బండార్, కల్లెడ, గుత్ప గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు రాస్తారని తెలిపారు. కొత్తపల్లి, గుంజీలి, బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు జన్నపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు రాస్తారని అన్నారు.

మండలంలో మూడు పరీక్షా కేంద్రాలు : రామారావు

ఎడపల్లి : నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు జరగన్ను నేపథ్యంలో మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరిగినట్టు తమ దృష్టికి వస్తే ఆ పరీక్ష కేంద్రంలోని ఇన్విజిలెటర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు భయానికి లోనుకాకుండా మనోధైర్యంతో ఉండాలన్నారు.

జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర చైర్మెన్‌గా మేడి పాపయ్య

నవతెలంగాణ-బోధన్

బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర చైర్మెన్‌గా టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగను ప్రభుత్వం నియమించడంతో ఆదివారం బోధన్ పట్టణంలో టీఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ మాట్లాడుతూ.. టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్యకి రాష్ట్ర ప్రభుత్వం జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి టీఎంఆర్పీఎస్ బోధన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అలాగే బోధన్ పట్టణ టీ-ఎమ్మార్పీఎస్ నూతనంగా పట్టణ అధికార ప్రతినిధిగా కాళ్ల మహేందర్‌ను నియమించినట్టు వివరించారు. ఏప్రిల్ 5న జరిగే బాబు జగ్జీవన్‌రావ్ జయంతికి అధికారులు, బోధన్ పట్టణ ప్రముఖులు, కుల సంఘాల నాయకులు ఉదయం 9గంటలకు సకాలంలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ ఇంచార్జ్ గుంజరి నాగయ్య, అద్దంకి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ఉపాధ్యక్షుడు బెల్లడిగి సుధాకర్, కార్యదర్శి సాయిలు, సీనియర్ నాయకులు చిన్నకోట్ల పోశెట్టి, రాష్ట్ర నాయకుడు డప్పు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



నియామకమైనవారిని సన్మానిస్తున్న పలువురు

విద్యార్థులు గొప్ప లక్ష్యంతో చదవాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు గొప్ప లక్ష్యంతో చదవాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ అర్బన్ ఇన్చార్జి బుస్సాపూర్ శంకర్ తెలిపారు. ఆదివారం నిజామాబాద్ నగరంలో ఆనంద నిలయంలో నగర వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం చేపట్టిన పార్టీ నగర అధ్యక్షుడు కస్తూరి ప్రవీణ్‌ను వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ బుస్సాపూర్ శంకర్ అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు కస్తూరి ప్రవీణ్, నగర ప్రధాన కార్యదర్శి కుంచెపు ఆనంద్, నగర యువజన విభాగం అధ్యక్షులు సంతోష్, నగర క్రైస్తవ విభాగం అధ్యక్షులు గోనె ఎలైజర్, 10వ డివిజన్ అధ్యక్షులు అల్లకుంట పాండు, సీనియర్ నాయకులు తాల్లసాగర్ తదితరులు పాల్గొన్నారు.



వాటర్ బాటిళ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

'శ్రీ వాగ్దేవి' వార్షికోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని శ్రీ వాగ్దేవి పాఠశాల 21వ వార్షికోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ నార్ల కాశీనాథ్ గుప్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, సర్పంచ్ ఆకుల మాధవి, పాఠశాల కరస్పాండెంట్ నార్ల కాశీనాథ్ గుప్తా, లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లా ఆర్గనైజర్ సూర్యనారాయణ, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి తాజా మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి లింగంతో పాటు పలువురు వక్తలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నార్ల కాశీనాథ్ గుప్త మాట్లాడారు. 2002 సంవత్సరాల కాలంలో ఎడపల్లిలో పాఠశాలను మొదటి దశ నుంచి ఏర్పాటు చేసి ప్రస్తుతం ఏడవ తరగతి వరకు పాఠశాలను కొనసాగిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆంగ్ల మాధ్యమం బోధన జరుగుతుందన్నారు. బాల బాలికలకు ఆటపాటలతో పాటు చదువుపై ప్రత్యేక విద్యను బోధిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. తమ పాఠశాలలో ఎందరో బాల బాలికలు చదువుకొని మంచి ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తున్నట్ట ఆయన గుర్తు చేశారు. అనుభవం గల ఉపాధ్యాయులచే విద్య బోధన కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్ మాట్లాడారు. ఎడపల్లిలోని శ్రీవాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ కాశీనాథ్ గుప్తా ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు తరగతులను పెంచుతూ బాలబాలికలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. అనంతరం వ్యక్తులకు సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బాల బాలికలు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎడపల్లిలో లయన్స్ క్లబ్ జిల్లా ఆర్గనైజర్ కరటూరి సూర్యనారాయణను సన్మానిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు..

రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని పాలిస్తాం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీనే తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తుందని బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేకేసీ విభాగం తెలంగాణ ప్రదేశ్ ఇన్చార్జి కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై పార్లమెంటులో అనర్హత వేటు వేయడం బీజేపీ అభద్రతాభావంతో మాత్రమేనని, రాహుల్ గాంధీపై కుట్రపూరితంగా ఈ చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.

దేశానికి సంబం ధించిన ప్రజాధనం ఎగవేతదా రులందరూ కూడా మోడీ ప్రభుత్వం లోనే ఉన్నారని, దేశానికి స్వాతం త్ర్యం కోసం పోరాడిన కుటుంబంపై మోడీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భాస్కర్ రాజు, మాజీ కౌన్సిలర్ కాజా ఫయాజుద్దీన్, శంకర్ నాయు డు, ఎడపల్లి మాజీ సర్పంచ్, లొల్లి పర్వయ్య (న్యాయవాది), బుడ్డ పోశెట్టి, రాజగుప్త, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నీరడి రవికుమార్, రాజేశ్వర్ పటేల్, సిద్ధ సాయిలు, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ కార్తీక్ యాదవ్, రాజ్ గుప్త, ఖాజా ఖలీల్ ఉల్లా, మెగావత్ సరిదాస్, అమ్రాది శేఖర్, కరుణన్న యువసేన రెంజల్ మండలాధ్యక్షులు అలీముద్దీన్, సాయిరెడ్డి, ప్రకాష్, ఎర్ర శేఖర్, రవి, దేవుసింగ్, చిల ప్రకాష్, కుమార్, గంగాధర్, ప్రతాప్‌రెడ్డి, గొడుగు శేఖర్, మసాపురం సాయిలు తదితరులు పాల్గొన్నారు.



కరుణాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

గోవింద్‌పేట్‌లో భారీ ర్యాలీ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని గోవింద్‌పేట్ గ్రామంలో పీఎస్ ఎస్ఎం నవనాథపురం కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీ నల్ల గంగారెడ్డి, సీనియర్ పిరమిడ్ మాస్టర్ సునీత జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో యోగ శాఖాహార ర్యాలీ ధ్యాన కార్యక్రమంపై భారీ ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా సీనియర్ పిరమిడ్ శ్రీ నరేంద్ర అస్సూరి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీపీఓ బొడ్డు దయానంద్, అడ్వకేట్ సాయి కృష్ణరెడ్డి, ఫిజియోథెరపిస్టు డాక్టర్ నీలిమా, తిరుమల గంగారాం, డాక్టర్ అమరావజి శ్రీనివాస్, తహసీల్దార్ బాబయ్య, గీతాంజలి, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న పలువురు

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
సోమవారం 03 ఏప్రిల్ 2023

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి


మృతిచెందిన రాజు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బైక్‌ను డీసీఎం ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందిన ఘటన డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మెంట్రాజ్ పల్లి గ్రామ స్వాగత తోరణానికి కూతవేటు ఎన్‌హెచ్44పై ఆదివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. ఆర్మూర్ మండలంలోని పిప్రి నగర్ ప్రాంతానికి చెందిన సలగంటి రాజు (32) ఆదివారం ఉదయం అందాజ 8 గంటలకు తన అత్తగారిల్లు అయిన ఇందల్ వాయి మండలంలోని లోలం గ్రామానికి వెళ్లి తన కుమార్తెను అత్తారింటి వద్ద వదిలి మధ్యాహ్న తిరుగు ప్రయాణం అయ్యాడు. మెంట్రాజ్ పల్లి గ్రామ కమాన్ దాటిన తర్వాత డిసిఎం డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి బైక్‌ను ఢీకొనడంతో రాజు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని భార్య సలిగంటి మీన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన



నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో మదన్‌మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కంటివైద్య శిబిరానికి స్పందన వచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు. గాంధారి మండల వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారని, వైద్యులు వారికి స్క్రీనింగ్ నిర్వహించి మందులు అందజేసినట్టు తెలిపారు. అవసరమున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు, కంటి ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. సుమారు 1000 మంది హాజరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూర్పు రాజు, నాయకులు రమేష్ పటేల్, పరమేష్, నీల రవి, సంగాని బాబా, సర్దార్, పత్తి కుమార్ గుర్రం సంతోష్,గుర్రం బిమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ట్రస్టు సభ్యులు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

రైతుల అభివృద్దే కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే షిండే

నవతెలంగాణ-మద్నూర్

వ్యవసాయ అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు పండించే పంటలకు మద్దతు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే హన్మంత్ షిండే తెలిపారు. మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో మద్నూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొద్దుతిరుగుడు పంట కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. క్వింటాకు రూ.6400 ధర కల్పించామని, రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పంటను ఇక్కడే విక్రయించాలని సూచించారు.

కార్యక్రమంలో మద్నూర్ సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, సొసైటీ కార్యదర్శి బాబురావు, మద్నూర్ గ్రామ సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ విట్టల్, మద్నూర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఉష్కల్ వార్ సురేష్, కంచివార్ హనుమాన్లు, మిర్జాపూర్ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సింలు గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు విండో సిబ్బంది వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

7వ రోజుకు రిలే నిరాహార దీక్ష



దీక్షలో కూర్చున్న రైతులు, నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

తమ భూమి తమకు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులు చేపట్టిన రిలే దీక్షలు ఆదివారంతో 7వ రోజుకు చేరుకుంది. వారం రోజులుగా దీక్ష చేపట్టినా అధికారులు పట్టించుకోవడం లేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలంలోని నెమ్లి గ్రామానికి చెందిన రైతులు వారి భార్య పిల్లలతో కలసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష నేటికి 7 రోజుకు చేరుకుంది. రిలే నిరాహార దీక్షకు అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బంగారు మైశయ్య సంపూర్ణ మద్దతు తెలిపారు. సర్వే చేపట్టి బాధితుల భూమికి హద్దులు చూపాలని డిమాండ్ చేశారు. భూ సమస్య పరిష్కారం అయ్యే వరకు భూ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని సీపీఐ(ఎం) నాయకులు రవీందర్ తెలిపారు.

ముదిరాజ్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామ ముదిరాజ్ కమిటీ అధ్యక్షునిగా బోలకిష్టయ్యను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత కమిటీ పదవీ కాలం పూర్తికావడంతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బైండ్లా మనోజ్, కోశాధికారిగా కిషన్ ప్రసాద్, కార్యదర్శిగా డి సాయిరాం, సలహాదారులుగా కిష్టయ్య, కోరబోయిన పాపయ్య, మటురి కేశయ్య, సిద్ధిరాములు తదితరులతో కలిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘం అభివృద్ధికి పాటుపడుతూ ఎల్లవేళలా సంఘం సభ్యులకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ పెద్దలు అంజయ్య, సుభాష్, శ్రీనివాస్, విట్టల్, సాయిలు, కిరణ్, తదితరులున్నారు.

పలువురి నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-గాంధారి

మండలంలో మంత్రి వేముల పర్యటన నేపథ్యంలో పలువురు బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి గాంధారి పోలీస్ స్టేషన్‌కు చేరుకొని నాయకులతో మాట్లాడారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత


ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్సీ వీజీగౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ముఖ్యమంత్రి సహాయ నిధి వరంలాంటిదని, అత్యవసర సమయంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్సీ వీజీగౌడ్ అన్నారు. ఆదివారం ఇందల్ వాయి మండలంలోని అమ్సన్ పల్లి గ్రామానికి సంబంధించిన ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి నుండి మంజూరైన ఇద్దరికీ ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ చెక్కులను అందజేశారు. అమ్సన్ పల్లి గ్రామానికి చెందిన జీల ఇస్తారికి రూ.16వేలు, సమీనా బేగంకు 28 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సినియర్ నాయకులు తాటిపాముల శ్రీనివాస్ గుప్తా పాల్గొని చెక్కులను మంజూరు చేయించిన ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పెన్షన్‌తో వృద్ధులకు ఆత్మగౌరవం

- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే హన్మంత్ షిండే



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-కామారెడ్డి

స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వృధ్యాప్య పింఛన్లతో వృద్దులకు, లబ్దిదారులకు ఆత్మ గౌరవం పెరిగిందని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. ఆదివారం నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతూ.. నిజాంసాగర్ మండలంలో 6328 మందికి పింఛన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రతి నెల లబ్దిదారులు ఎవరిపైనా ఆధార పడకుండా గౌరవంగా జీవిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో సాధారణ వ్యక్తి నమ్మని వ్యాపారస్తులు.. పెన్షన్ లబ్దిదారులను నమ్ము తున్నారని అన్నారు. కిరాణ వస్తువులు లేదా వైద్యం కోసం, మెడిసిన్ మందులు సైతం ఉద్దెర ఇస్తున్నారని అన్నారు.

జుక్కల్ నియోజకవర్గంలో మొత్తం 35 వేలకు పైగా మందికి పించన్ వస్తుందని తెలిపారు. ఆదేవిధంగా కళ్యాణ లక్ష్మి ,షాది ముభారక్ పథకంతో పేదింటి ఆడబిడ్డకు పెళ్లి కానుకగా మండలంలో ఇప్పటి వరకు 1474 మందికి అందించినట్లు తెలిపారు. అంతే కాకుండా ఆరోగ్య మహిళ పథకంతో మహిళలకు వైద్య సేవలు, కేసీఆర్ కిట్ పథకం అమలవుతోందని తెలిపారు.ప్రస్తుతం రెండవ దశ కంటి వెలుగు పథకం గ్రామాలలో కొనసాగుతుందని కంటి సమస్య ఉన్న వారికి వెంటనే కంటి అద్దాలను అందిస్తున్నారు అన్నారు.

రైతులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్

రైతులకు ఉచిత కరెంటు, మిషన్ కాకతీయ, పండించిన ధాన్యం కొనుగోలు చేస్తూ రైతలను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. మిషన్ కాకతీయతో 46 వేల చెరువు లను మరమ్మత్తు చేపట్టి, కాళేశ్వరం ద్వారా వేసవిలో సైతం నిజాంసాగర్ ప్రాజెక్ట్ లోకి నీటిని విడుదల చేసి ప్రాజెక్ట్ ఎండకుండ, పంటలు ఎందకుండ రైతులను కాపాడుకున్న సిఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నాన్ కామండ్ ఏరియా పిట్లం, బిచ్కుంద, పెద్దకొడప్ గల,నిజాంసాగర్ మండలాల్లో గల 40 వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు నాగమడుగు ఎత్తిపోతల పథకం నిర్మాణానికి రూ. 476 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం పనులు శర వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. అదేవిధంగా రైతు భీమా, రైతు బందు పథకాలతో పొరుగు రాష్ట్రాలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నాయని అన్నారు. దీంతో అబ్ కి బార్ కిసాన్ కి సర్కార్ నినాదంతో సిఎం కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ ని బిఆర్ఎస్ పార్టీ గ మార్చి దేశ రాజకీయాలలో మార్పులు చేపట్టే దిశగా వెళ్తున్నట్లు పేర్కొన్నారు.

త్వరలో అందరికీ దళిత బంధు

దళిత బంధు పథకం ద్వారా మండలంలోని సుమారు 13 వందల కుటుంబాలకు యూనిట్లను ఇప్పటికే అందజేయగ మిగిలిన ఇంకో 260 మంది కి త్వరలో దళిత బందు పథకం అందజేయనున్నట్లు తెలిపారు. ఒక్కో యూనిట్ కు రూ.10 లక్షలతో లబ్దిదారుడు ఎంచుకున్న యూనిట్లను అందజేశారు.దీంతో దళిత కుటుంబాలలో ఆర్థికంగా అభివృద్ధి సాధించడంతో సమాజంలో ఆత్మ గౌరవంతో బతుకుతున్నారు అని అన్నారు. అనంతరం గ్రామాల వారీగా చేసిన అభివృద్ధి పనులు, హామీ ఇచ్చి చేయని పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ ధఫెదర్ రాజు, మండల సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, సిడిసి చైర్మన్ గంగారెడ్డి, వైస్ ఎంపిపి మనోహర్, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాలతో కుక్కల బెడద


రోడ్డు పక్కన కోళ్ల వ్యర్థాలు

నవతెలంగాణ-భిక్కనూర్

చికెన్ సెంటర్లలోని కోళ్ల వేస్టేజ్‌తో కుక్కల బెడద, దుర్వాసన తీవ్రమవుతుందని మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భిక్కనూర్ పట్టణంలో సుమారు 14 చికెన్ సెంటర్లు ఉన్నాయి. ఈ చికెన్ సెంటర్‌లోని వ్యర్థాలను భిక్కనూర్ గ్రామ శివారులోని 44వ జాతీయ రహదారి పక్కన బొబ్బిలి చెరువు సమీపంలో పడేస్తున్నట్టు సమాచారం. చికెన్ వేస్టేజ్‌కు అలవాటైన కుక్కలు బైపాస్ రోడ్డుపై అధికమ వడంతో వాహనదారులు, ప్రజలు అటువైపు వెళ్లాలంటే జంకుతున్నారు.

చికెన్ సెంటర్ నిర్వాహకులు వ్యర్థాలను రామేశ్వర్‌పల్లి బైపాస్ రోడ్డుపై పడి వేయడంతో కుక్కల సంతతి రోజురోజుకూ పెరుగుతోందని రామేశ్వర్ పల్లి వీడీసీ అధ్యక్షుడు తక్కల నర్సా రెడ్డి అన్నారు. గ్రామం నుండి భిక్కనూర్ పట్టణానికి వెళ్లే వారికి దుర్వాసన, కుక్కల బెడద కారణంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు పట్టించుకుని బైపాస్ రోడ్డు పక్కన చికెన్ సెంటర్ వేస్టేజ్ పడేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

కాగా గ్రామపంచాయతీ అధికారులు చికెన్ వేస్టేజ్ ఎక్కడ వేయమంటే అక్కడ వేయడానికి సిద్ధంగా ఉన్నామని, వేస్టేజ్‌ను పడేయడానికి స్థలాన్ని చూపించాలని చికెన్ సెంటర్ నిర్వాహకులు కోరుతున్నారు. అనువైన స్థలం లేని కారణంగా బైపాస్ రోడ్డు పక్కన పడేస్తున్నట్టు తెలిపారు.

అంగన్‌వాడీల కృషి ఎనలేనిది

జాతీయ అవార్డు రావడం పట్ల స్పీకర్


స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అంగన్‌వాడీలు

నవతెలంగాణ-నిజామాబాద్‌ప్రాంతీయ ప్రతినిధి

బాన్సువాడ మాతా-శిశు ఆస్పత్రికి జాతీయ స్థాయి అవార్డు రావడంలో అంగన్‌వాడీల కృషి ఉన్నదని రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. బాన్సువాడ డివిజన్ అంగన్‌వాడీ టీచర్ యూనియన్ ప్రతినిధులు ఆదివారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రికి జాతీయ స్థాయి అవార్డు రావడంలో అంగన్వాడీ టీచర్ల కృషి ఉన్నదని కొనియాడారు. పేద గర్భిణులకు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టి సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. త్వరలోనే బాన్సువాడ లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి నూతన భవనం నిర్మిస్తామని, దానిపైన అంగన్వాడీ యూనియన్ కార్యాలయం నిర్మిస్తామని స్పీకర్ పోచారం హామీ ఇచ్చారు.

త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వరి కోతలు ప్రారంభమైనందున పంట విక్రయం కోసం వ్యాపారులు మద్దతు ధర కంటే ఎక్కువగా ఇస్తే వారికి విక్రయించుకోవాలని, అంతకంటే తక్కువగా ఇస్తే మాత్రం విక్రయించొద్దని సూచించారు. త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, రైతులు సహకరించాలని కోరారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్..
బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు

- వర్ధంతి పురస్కరించుకొని పలువురి నివాళి



భిక్కనూర్‌లో నివాళిఅర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు.. తాడ్వాయి మండలం ఎర్రపహాడ్‌లో

నవతెలంగాణ-తాడ్వాయి/భిక్కనూర్

బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జై గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాంగోళ్ల మురళి గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధంతి పురస్కరించుకొని తాడ్వాయి మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలో నివాళి అర్పించారు. మొదటగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటను ఏలిన మహావీరుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బురాన సంగమేశ్వర్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, ముఖేష్ గౌడ్, ఐలాపురం విష్ణు గౌడ్, బాల్ నర్సాగౌడ్, ప్రశాంత్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు

భిక్కనూర్ : మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాపన్న గౌడ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగభూషణం గౌడ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మండలంలోని కాచాపూర్ గ్రామంలో స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో డిసిసిబి ఉమ్మడి జిల్లా డైరెక్టర్, గౌడ సంఘ జిల్లా ప్రతినిధి లింగాల కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం సర్వాయి సర్దార్ పాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సాయిబు గారి సిద్ధా గౌడ్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాపర్తి రాజా గౌడ్, సంఘ సభ్యులు సంతోష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సిద్ధా గౌడ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'పది' పరీక్షలు

నవతెలంగాణ-రామారెడ్డి/పెద్దకొడప్‌గల్/సదాశివనగర్

మండలంలో నేటి నుండి 13వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ యోసేప్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉప్పల్‌వాయి జిల్లా పరిషత్, రామారెడ్డి జిల్లా పరిషత్ బాలికల, రెడ్డి పెట్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తి చేశామని, 457 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు ఆయన తెలిపారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగబోయే పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధమైందని పరీక్షల నిర్వహణ అధికారి హరి సింగ్ తెలిపారు. మండలం వ్యాప్తంగా 204 మంది విద్యార్థుల పరీక్ష రాస్తున్నట్టు వెల్లడించారు. వడ్లం, కాటేపల్లి, పెద్దకొడప్‌గల్, శాంతాపూర్, ఫత్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎటువంటి మాస్ కాపీలకు పాల్పడకుండా తగు జాగ్రత్తలు అన్ని తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

సదాశివనగర్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నేటి నుంచి జరగనున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు తెలిపారు. కాగా పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంఈవో యూసఫ్ తెలిపారు. మండలం లో 557 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.

ప్రత్యేక రాష్ట్రంలో రోడ్లకు మహర్దశ

- రోడ్డు పునరుద్ధరణ పనులు ప్రారంభించిన మంత్రి వేముల


రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి


బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

నవతెలంగాణ-సదాశివనగర్/గాంధారి

ప్రత్యేక రాష్ట్రంలోనే రోడ్లకు మహర్దశ వచ్చిందని, సీఎం కేసీఆర్ ప్రతి గ్రామానికి రోడ్లు వేయిస్తున్నారని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

రూ.7.23 కోట్ల నిధులతో చేపట్టనున్న ఉప్పల్‌వాయి-బాన్సువాడ రోడ్డు పునరుద్ధరణ పనులకు మండలంలోని పద్మాజీవాడి చౌరస్తాలో ఆదివారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జాజాల సురేందర్, ఎంపీ బీబీపాటిల్, జడ్పీ చైర్మన్ దఫేదర్ శోభ, ఎంపిపి గైని అనుసూయ, జడ్పీటీసీ కమిలి నర్సింలు, ఎంపిటిసి సుజాత, బిఆర్‌యస్ మండల అధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్ రెడ్డి, బిఆర్‌యస్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడి పుల్గం సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిధుల కోసం ఎంపీకి వినతి

గాంధారి : మండల కేంద్రంలోని గాంధారి బాలరాజు గుడి ప్రత్యేక విశిష్టత గలదని, గుడి అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ఎంపీ బీబీపాటిల్‌కు స్థానిక యువకులు వినతిపత్రం అందజేశారు. ఆదివారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన ఎంపీతో పాటు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఆలయంతో పాటు కమ్యూనిటీ హాల్ కు నిధులు కేటాయించాలని కోరారు. ఇరువురూ సానుకూలంగా స్పందించి, నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చినట్టు యువకులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో హరాలే సుధాకర్ రావు, ప్రసాద్ గౌడ్, మమ్మాయి భాస్కర్ యాదవ్ తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

లింగంపేట్ : లింగంపేట మండల కేంద్రంలో చెందిన పలువురు యూత్ సభ్యులు ఆదివారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎల్లారెడ్డి శాసనసభ్యులు సురేందర్ జైరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పటేల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్టు పార్టీ మండల అధ్యక్షులు దివిటి రమేష్ తెలిపారు.

లింగంపేట మండల కేంద్రం చెందిన యువజన సంఘం సభ్యులు సునీల్, అరుణ్, వేణు గౌడ్, సాయికుమార్, దుర్గ ప్రసాద్, తేజ వంశీ, ఉమేష్, ప్రవీణ్, జీవన్, జయపాల్‌తో పాటు 15 మంది యూత్ సభ్యులు గాంధారి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రి వేముల సమక్షంలో చేరారు. ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా చేరుతున్నట్టు వేముల తెలిపారు. ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువకులపై ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్, లింగంపేట్ సింగిల్ విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బండి రాజయ్య, మాజీ ఎంపీపీ ముదాం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీకి తరలిన సీపీఐ నాయకులు


ఢిల్లీ తరలుతున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

తెలంగాణ గిరిజన సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన దీక్షలో పాల్గొనేందుకు గాంధారి మండలంలోని వివిధ గ్రామాల సీపీఐ నాయకులు ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు 5వ తేదీనా పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులకు రావలసిన మద్దతు ధర, పేదవాడికి రావాల్సిన గ్యాస్ సిలిండర్ సబ్సిడీ నిత్యవసర వస్తువులపై సబ్సిడీ రావట్లేదని తెలిపారు. వీటిపై ప్రశ్నించేందుకు చలో ఢిల్లీకి తరలివెళ్తున్నట్లు తెలిపారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రకాష్ నాయక్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కమ్మరి సాయిలు, కార్మిక సంఘం నాయకుడు మధు, రైతు సంఘం నాయకులు, గిరిజన సంఘ నాయకులు శంకర్, మాన్సింగ్ , చందర్, లక్ష్మి పూరి, దేవ్ సింగ్, తులసిరామ్, సాయిలు, స్వామి, శంకర్ తదితరులు తరలివెళ్లారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని వెల్మల్ గ్రామంలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు, వైస్ ఎంపీపీ గొజ్జి దేవేందర్ ఆదివారం అందజేశారు. బండారి ప్రగతికి రూ.36000, గాధరి లస్మన్నకు రూ.8500, భయ్యని హారికకు రూ.18000, మచ్చర్ల రాజుబాయ్‌కి రూ.38వేల విలువైన చెక్కులు మంజూరు కాగా బాధిత కుటుంబ సభ్యులకు ఆయన పంపిణీ చేశారు. బాధితులు సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముప్పెడ నారాయణ, గ్రామ అధ్యక్షుడు తల్వేద రాము, నాయకులు రఫీ, పెద్ద గంగారాం, లింగం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను భూమిపూజ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని గన్యాతాండ జీపీలో ఎంపీపీ కుంచాల విమల రాజు సీసీ రోడ్డు పనులకు ఆదివారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసినట్టు ఎంపీపీ తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నూర్‌సింగ్, మాదాపూర్ సర్పంచ్ లింగన్న, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

రైతులకు గిట్టుబాటు దక్కాలంటే

ఎంఎస్పీ చట్టం తీసుకురావాలి

- రైతులను రాజకీయంగా వాడుకుంటున్న ప్రభుత్వాలు
- కౌలు రైతులకూ రైతు పథకాలు అమలు చేయాలి
- ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న



మాట్లాడుతున్న మండల వెంకన్న

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రైతులకు గిట్టుబాటు ధర దక్కాలంటే.. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం కనీస మద్దతు ధరల (ఎంఎస్పీ) చట్టం తీసుకురావాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. ఆదివారం అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నిజామాబాద్ ఉమ్మడి జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్ కోటగల్లీలో నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా జెండాను జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య ఆవిష్కరించారు. ఈ జనరల్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం కౌలు రైతులను నిర్లక్ష్యం చేస్తుందని, ఈరోజుల్లో రైతు ఆత్మహత్యలు రాష్ట్రంలో జరుగుతున్నాయంటే అది కౌలు రైతుల ఆత్మహత్యలే ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న వ్యవసాయ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసులకు, గిరిజనులకు పట్టాలు ఇస్తామని, నేటికి రాష్ట్ర ప్రభుత్వం రాజకీయంగా వాడుకుంటుందే తప్ప నేటికి కూడా ఒక్క పట్టాను అందించిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. మోడీ కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు ఉద్యమం చేస్తే అన్ని రకాల ప్రయత్నాలతో ఉద్యమాన్ని అణిచివేద్దామని చూసిందని, ఆయన కుట్రలు అన్ని బెడిసి కొట్టడంతో క్షమించమని చంపలేసుకున్న మోడీ ఆరోజు రైతులకు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు, రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేని పక్షంలో రైతు ఉద్యమం గతంలో ఏ విధంగా అయితే గుణపాఠం చెప్పారో మళ్లీ అదే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రైతులని చంపిన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాకి, ఆయన కుమారుడికి గాని నేటికీ శిక్షలు లేవని అన్నారు. కార్పొరేట్ వ్యవసాయానికి, విదేశీ వ్యవసాయానికి రెడ్ కార్పెట్ వేస్తూ దేశంలో ఉన్న రైతాంగాన్ని ముంచడానికి కుట్రలు చేస్తుందన్నారు. అతిథిగా వచ్చిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్ని గత ప్రభుత్వాలు మూత వేస్తే, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లోనే ఫ్యాక్టరీలు తెరుస్తామని చెప్పి కెసిఆర్ నేటికీ బోధన్ ఎన్సిఎస్ఎఫ్ గాని, సారంగాపూర్ ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీలు గానీ తెరవడం లేదని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ప్రధానంగా వ్యవసాయ ఆధారిత పంటలు పండిస్తుంటే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలని ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలం చెందారని అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం వల్లనే ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో చాలా మంది యువత గల్ఫ్ బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సంఘ నిర్మాణం, సంస్థ గత కార్యక్రమాలను చర్చించుకున్నారు. నాయక్‌వాడి నర్సయ్య, నడపి భూమయ్య, నర్సయ్య, ఎల్ పర్వయ్య, మార్క్స్, బాబు రావు, శ్రీనివాస్ రెడ్డి, భన్సి, అగ్గు చిన్నయ్య, డి సాయిరెడ్డి, గోపాల్, పోషన్న, సుమన్, గులాం హుస్సేన్, శివ రాజు, కట్ట ఉషన్న, నిమ్మల భుమేష్, ఎన్ గంగన్న, సరోజన, నర్సవ్వ, రాధ రైతులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని సంతోష్‌నగర్ కాలనీకి చెందిన నీరు గోండ పోసాని (48) అనే మహిళ కనిపించడం లేదని కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఎవరికైనా కనిపిస్తే 75699775322, 9951132113 నెంబర్లకు తెలుపాలని పోలీసులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



నవతెలంగాణ-ఆర్మూర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన వేల్పూర్ మండలంలోని అంక్సపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్ఐ వినయ్ కుమార్ వివరాల ప్రకారం.. మెట్‌పల్లి నుంచి ఆర్మూర్ వైపు ద్విచక్ర వాహనంపై గుర్తుతెలియని వ్యక్తి (35) వెళ్తుండగా తలకు బలమైన గాయాలయ్యాయి. కాగా ఆ వ్యక్తిని జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం తరలించారు. కాగా ఈ వ్యక్తి డిచ్‌పల్లి మండలానికి చెందిన వ్యక్తిగా తెలిసింది. పూర్తి వివరాలు తెలియరాలేదు. కావున ఈ వ్యక్తిని గుర్తు పట్టిన వారు 8712659862, 7901133905 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-బోధన్

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. బోధన్ రూరల్ ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. బోధన్ మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామానికి చెందిన నడిపి గంగారెడ్డి (38) మద్యానికి బానిసై గత మంగళవారం కుటుంబ సభ్యులపై అలకబూని ఇంట్లో నుంచి వెళ్లిపోయి పురుగుల మందు తాగాడు. గడ్డిమందు తాగిన విషయం కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు చికిత్స నిమిత్తం బోధన్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్‌లోని హోప్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుని భార్య సోని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దార్యాప్తు చేస్తున్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం



విరాళ దాతకు సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన డాక్టర్ మోరే రాజేశ్వర్ రూ.50 వేల విరాళాన్ని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మోరే రాజేశ్వర్‌ను శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. విరాళం అందజేసిన దాత కుటుంబానికి అయ్యప్ప స్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బద్దం రాజేష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్, మల్యాల సుభాష్ గౌడ్, చింత గణేష్, తీగల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో భారీ వాహనాలు రాకుండా నియంత్రించాలని వినతి

నవతెలంగాణ-బోధన్

సోమవారం నుంచి పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నందున బోధన్ పట్టణంలో భారీ వాహనాలు ప్రవేశించకుండా నియంత్రించాలని విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు రవీందర్‌రెడ్డి బోధన్ పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్‌కు ఆదివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న దృష్ట్యా బోధన్ పట్టణంలోకి భారీ వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే విద్యార్థుల క్షేమం కోరి ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ పికెట్‌లను ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా 'మట్టల ఆదివారం'

నవతెలంగాణ-నందిపేట్/జక్రాన్‌పల్లి

మండలంలోని వెల్మల్ గ్రామంలో మట్టల ఆదివారాన్ని క్రైస్తవులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు సిలువ శ్రమల పాటలు పాడుతూ గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఈత వనములను పట్టుకుని చిన్నలు, పెద్దలు ఊరేగింపు చేపట్టారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

జక్రాన్‌పల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో క్రైస్తవులు ఘనంగా మట్టల నిర్వహించారు. దక్షిణ ఇండియా మెదక్ అధ్యక్ష మండలంలోని జక్రాన్‌పల్లి పాస్టరేట్‌లోని అన్ని చర్చిలలో ఏసుక్రీస్తు గాడిద పిల్లపైన ఎరుషలేము దేవాలయమునకు వచ్చిన విధానాన్ని వివరిస్తూ మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో మట్టలతో పాటలు పాడుతూ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ శశి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



నందిపేట్ : ఊరేగింపుగా పాల్గొన్న క్రైస్తవులు

ఆర్గానిక్‌తోనే ఆరోగ్యం

- సన్ ఎడ్జ్ సూపర్వైజర్ కృష్ణ

నవతెలంగాణ-వర్ని



స్టోర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ఆర్గానిక్ ఆయుర్వేదం ప్రోడక్ట్స్ వాడడంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సన్ ఎడ్జ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సూపర్వైజర్ కృష్ణ అశోక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రైవేట్ కంపెనీకి చెందిన ఆర్గానిక్ ఆయుర్వేద స్టోర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వినియోగదారులతో మాట్లాడుతూ.. కలుషితమైన ఆహారం ప్రజలు తీసుకొని వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు ఇతర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముందస్తుగా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సన్‌ఎడ్జ్ కంపెనీ ప్రొడక్టు ఒక మంచి వేదిక అని తెలిపారు. నేడు ఒక మండల స్థాయిలో ఆర్గానిక్ ఆయుర్వేదం స్టోర్‌ను ప్రారంభించి ప్రజలకు మంచి ఆరోగ్యాన్నిచ్చే ఆహార పదార్థాలతో పాటు అగ్రికల్చర్ ఆర్గానిక్ హెల్త్ ఫుడ్ హోమ్ ప్రోడక్ట్ వస్తువులు లభిస్తాయని తెలిపారు. వీటిని వాడడం ద్వారా ప్రజలు మంచి ఆరోగ్యాన్ని పొందుతారని సూచించారు. కార్యక్రమంలో బస్వంత్ రావు, జెడిగి బస్వంత్, ముస్తఫా అంజిరెడ్డి, సాయిలు, తలారి సంజయ్, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ నేతలకు మతితప్పింది'

నవతెలంగాణ-వర్ని

కాంగ్రెస్ పార్టీ నేతలకు మతితప్పిందని బీసీ మోర్చా మండలాధ్యక్షులు మాడిశెట్టి విట్టల్ అన్నారు. ఆదివారం చందూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బీజేపీ ప్రభుత్వంపై, నరేంద్రమోదీపై చేసిన వ్యాఖ్యలను బీజేపీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాహుల్ గాంధీపై కుట్రపూరితంగా బీజేపీ ప్రభుత్వం అనర్హత వేటు వేసిందని ఆరోపణ చేయడం సరికాదని, గతంలో చట్టసభ సభ్యులకు కోర్టు రెండేళ్లు, అంతకు మించి శిక్ష విధిస్తే, తక్షణమే అనర్హత వేటు పడుతుందని, లిల్లీ థామస్ కేసులో 2013లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక, నాడు ఎంపీగా ఉన్న ఆర్జెడి అధినేత లాలు ప్రసాద్ యాదవ్ పైన అనర్హత వేటు పడిందని, దీనితో తీర్పుని నీరుగార్చేందుకు అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రయత్నించిందని తెలిపారు. రాజకీయాల్లో విమర్శలు హుందాగా ఉండాలని, అది మితిమీరితే కాంగ్రెస్ పార్టీ నాయకులారా ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.

పద్మశాలి సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా లోకం శ్రీనివాస్



ప్రమాణస్వీకారం చేస్తున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

పద్మశాలి సంఘం బోధన్ నియోజకవర్గ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం బోధన్ పట్టణంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పులగం హనుమండ్లు ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీ ఎన్నికల్లో నియోజకవర్గ అధ్యక్షులుగా మేక సంతోష్, ప్రధాన కార్యదర్శిగా లోకం శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి సంఘం సభ్యుల సంక్షేమానికి తమవంతు బాధ్యతగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల భూమేశ్వర్, జిల్లా కార్యదర్శులు సిలివేరి గణేష్, లోల శంకర్, అందే నరేందర్ పాల్గొన్నారు.

విద్యుత్ ఏడీఏకు ఫిర్యాదు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్‌లో మోడల్ స్కూల్ వెనకాల నిర్మించిన 26 ఇండ్ల రోడ్డు మధ్యలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడాన్ని నిలిపివేయాలని సాత్‌పుతే గణేష్ గౌరవ్ పెర్కిట్ విద్యుత్ ఏడీఈ రాజేశ్వర్‌కు ఆదివారం ఫిర్యాదు చేశారు. రోడ్డు మధ్యలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వలన ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వెంచర్ యజమానులకు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపారు. రోడ్డు మధ్యలో కాకుండా ఈ వెంచర్‌లో (26 ఇండ్ల కోసం) మున్సిపాలిటీకి వదిలిన 10 శాతం ఖాళీ స్థలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్డు మధ్యలో కాకుండా పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేయాలని కోరగా ఏడీఈ ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట లైన్‌మెన్ రవి నాయక్ ఉన్నారు.

సుద్దపల్లిలో మినీ సబ్ జూనియర్

జిల్లా సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని సుద్దపల్లి సాంఘిక పాఠశాల/కళాశాల క్రీడా మైదానంలో నిజామాబాద్ జిల్లా మినీ సబ్ జూనియర్ (అండర్-10) సాఫ్ట్‌బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు జైడి రాజ్ కుమార్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ చిన్నారులు చిన్న వయసులోనే జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడలలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనేలా కృషి చేయాలన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, అందుకే క్రీడాకారులు ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహాన్ని, సహకారాన్ని అందిస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సాంఘిక సంక్షేమ పాఠశాలల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ పి.నీంజరెడ్డి పాల్గొని క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని మన పెద్దలు అందుకే చెప్పారని వివరించారు. చిన్నతనంలో క్రీడల్లో పాల్గొనడం పట్ల భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి విద్యార్థి తనకు నచ్చిన క్రీడలో ఉదయం సాయంత్రం తప్పనిసరి పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ గోదావరి, వైస్ ప్రిన్సిపాల్ స్వరూప, వ్యాయమ ఉపాధ్యాయులు నల్లూరి లత, జోష్న, స్వప్న, వినోద్, భాగ్య, ధర్మపురి ,ప్రవీణ్, రాజేందర్, సంతోష్, గంగాధర్, అనిల్, సురేష్, సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్‌లు ఈర్ల నరేష్, వేముల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఔషధాల ధరలు పెంచొద్దు



మాట్లాడుతున్న పి.సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కేంద్ర ప్రభుత్వం ఔషధాల ధరలు పెంచొద్దని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వాడే ఔషధాల ధరలను ప్రస్తుతం ఉన్నటువంటి ధరలకు 11 శాతం ధరలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకే దేశం ఒకే పన్ను అని జీఎస్టీని తెచ్చి ఏ ఒక్క వస్తువు ధర కూడా తగ్గించకపోగా ఉన్నటువంటి నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెంచుతూ ప్రజల మీద భారాలను మోపుతున్నదని, ప్రస్తుతం మెడికల్ షాపులలో, ప్రైవేట్ ఆసుపత్రులలో విక్రయించే ఔషధాలు అనేక కంపెనీలు ఉండడం మూలంగా వాటిలో ఏ ఔషధం నాణ్యమైనదో తెలియడం లేదని అన్నారు. ఇవి సరిపోనట్టు మందుల ధరలు పెంచడం మూలంగా వైద్యం మరింత ప్రియం అవుతుందని, ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని, అందుకు కేంద్ర ప్రభుత్వం ఔషధాల ధరలను పెంచవద్దని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు వై.ఓమయ్య, ఏ.విట్టల్‌గౌడ్ ఆనంద్ పాల్గొన్నారు.

ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరాలి

- జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్



సదన్ విద్యార్థులతో డీఈవో

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇష్టంతో చదివి మానవతా సదన్ పేరును ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ సూచించారు. ఆదివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని మానవతా సదన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి జరిగే 10వ తరగతి పరీక్షలో ఎటువంటి టెన్షన్ లేకుండా పరీక్షలను రాయాలని, 10వ తరగతి విద్యార్థులకు ఇది తొలి మెట్టని దీనిని మంచి మార్కులతో అధిరోహించే విధంగా చూసుకోవాలన్నారు. ఎంసెట్ షార్ట్‌టర్మ్ కోచింగ్ తీసుకుంటున్న పిల్లలు మంచి ర్యాంక్ సాధించాలని తెలిపారు. వేసవి కాలం ఉన్నందున పిల్లలందరూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలిపారు. సందర్శన సందర్భంగా మానవత సదన్ కేర్ టేకర్ అందే రమేష్‌కు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఆయన వెంట సిబ్బంది సంధ్యారాణి, విజయ్, గంగామణి, గాయత్రి, సంధ్య, రాజేశ్వర్, నాన్సి, అనిత వనిత ఉన్నారు.

నిప్పంటుకుని గాయాలైన వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

అగ్ని ప్రమాదం జరిగి వృద్ధురాలు మృతి చెందినట్లు జక్రాన్‌పల్లి ఎస్సై శ్రీకాంత్ ఆదివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని కలిగోట్ గ్రామానికి చెందిన తలారి గంగు (80) ఇంట్లో చాయి పెట్టుకుంటుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని ఒళ్లంతా గాయాలు కావడంతో వెంటనే నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.